## సబ్ కోర్టు ఏర్పాటుకు హాస్టల్ భవనం పరిశీలన

**అల్లాదుర్గం, అక్టోబరు 26, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన అల్లాదుర్గంలో సబ్ కోర్టు ఏర్పాటు కొరకు వసత గృహ భవనాన్ని గురువారం జిల్లా జడ్జి లక్ష్మీ శారద పరిశీలించారు. అల్లాదుర్గంకు నూతనంగా మంజూరైన సబ్ కోర్టు ఏర్పాటుకు గ్రామంలోని ఎస్సీ వసతి గృహం భవనాన్ని ఆమె పరిశీలించారు. త్వరలో నే గ్రామంలో సబ్ కోర్టును ఏర్పాటు చేయనున్నట్లు లక్ష్మీ శారద పేర్కొన్నారు. కార్యక్రమంలో అల్లాదర్గం సిఐ జార్జ్, తహసీల్దార్ సతీష్, ఎస్ఐ ప్రవీణ్ఎడ్డి,న్యాయవాది కృష్ణారెడ్డి, నారాయణరెడ్డి, అసెంబ్లీ సాధన కమిటి అధ్యక్షులు బ్రహ్మం, అధికారులు పాల్గొన్నారు.



హాస్టల్ భవనాన్ని పరిశీలిస్తున్న జడ్జి లక్ష్మీ శారద

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## పేకాట రాయుళ్ల అరెస్ట్

**కొండపాక, అక్టోబర్ 26, ప్రభాతవార్త** చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు ఎవరు పాల్పడిన చట్ట పరమైన చర్యలు తప్పవని కుకునూరుపల్లి ఎస్సై పుష్పరాజ్ హెచ్చరించారు. గురువారం మధ్యాహ్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని కొడకండ్ల శివారులో పేకాట అడున్నట్లు సమాచారం రావడంతో తన సిబ్బ ందితో పేకాట స్థావరం పై దాడి చేసినట్లు ఆయన తెలిపారు. పేకాట ఆడుతున్న 6 గురు వ్యక్తులను పట్టుకొని వారి నుండి రూ.54 వేల పైచిలుకు డబ్బును, 2 మోటర్ సైకిళ్లు, 2 కార్లు, 6 సెల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో పామ్ హౌజ్‌లల్లో, ఇళ్లల్లో, బహిరంగ ప్రదేశాల్లో పేకాట, జూదంతో పాటు చట్ట వ్యతిరేక పరమైన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిసై డయల్ 100 నెంబర్‌కు గాని, సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100కు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. పేకాటలో పట్టుబడిన వారిలో పురాణం కిషన్, మాకల వెంకటేశం, కమాసాని రమేష్, గడ్డం ప్రశాంత్, ప్రవీణ్, హారే కృష్ణ ఉన్నారని తెలిపారు.



కౌంటింగ్ సెంటర్లలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ రాజర్షిషా

## కౌంటింగ్ సెటర్లలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షిషా

**మెదక్ అర్బన్, అక్టోబర్26 ప్రభాతవార్త:** సాధారణ ఎన్నికలు 2023 లో భాగంగా స్థానిక వైపీఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం మెదక్ 34, నర్సాపూర్ 37, నియోజకవర్గాల కౌంటింగ్ సెంటర్ల ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షిషా పరిశీలించారు. కౌంటింగ్ రోజు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని, నవంబర్ 15 లోపు కౌంటింగ్ సెంటర్‌లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇంటర్‌నెట్, మీడియా పాయింట్, బారికేడ్లు, విద్యుత్ సరఫ్రా, త్రాగునీరు లాంటి ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కౌంటింగ్ అనంతరం ఈవీఎంలు, వీవీ ప్యాట్‌లను భద్రపరచడానికి పిల్లికొట్టాల్‌లోని పాత జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదను కలెక్టర్ వెంకటేశ్వర్లు, మెదక్, నర్సాపూర్ ఆర్డీవోలు అంబదాస్, శ్రీనివాస్, మెదక్, హవేళిఘనపూర్ తహశీల్దార్లు శ్రీనివాస్, నారాయణ, ఈఈ పీఆర్ నర్సింలు, పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా ప్రజలు సహకరించాలి : డిఎస్పీ



పారా మిలిటరీ దళాలు ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న దృశ్యం

**మెదక్ అర్బన్, అక్టోబర్26 ప్రభాతవార్త:** శాసన సభ ఎన్నికల సందర్భంగా ఎలాంటి వర్గ బేధాలు లేకుండా, అల్లర్లు జరగకుండా ప్రజలంతా సహకరించాలని మెదక్ డీఎస్పి ఫణీందర్ అన్నారు. గురువారం మండల కేంద్రమైన కొల్చారంతో పాటు రంగంపేట, సంగాయిపేట, పైతర, చిన్నఘనపూర్ గ్రామాల్లో జిల్లా ఎస్పి రోహిణి ప్రియదర్శిని ఆదేశానుసారం పారా మిలిటరీ దళాల ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మెదక్ డీఎస్పి ఫణీందర్ మాట్లాడుతూ రాబోయే శాసన సభ ఎన్నికల సందర్భంగా ఇప్పటి నుండే సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. ఎవరైనా చట్టవిరుద్ధంగా ప్రకవర్తించిన, గొడవులు సృష్టించాలని చూసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రజలందరూ ఎలక్షన్ సమయంలో పోలీసులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్‌రెడ్డి, కొల్చారం ఎస్ఐ మహమ్మద్ గౌస్, పాపన్నపేట ఎస్ఐ మహిపాల్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది, పారా మిలిటరీ బలగాలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంటు కష్టాలు తప్పవు

### -ఎన్నికల ప్రచారంలో మెదక్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి

**పాపన్నపేట, అక్టోబరు 26, ప్రభాతవార్త:** రానున్న శాసన సభ ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఓటేస్తే కరెంటు కష్టాలు తప్పవని మెదక్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. గురువారం ఎమ్మెల్యే మండల కేంద్రమైన పాపన్నపేటలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంబించారు. ఈ సందర్భంగా మండలంలోని డాక్యాతండా, రాజ్యాతండాలలో ఎన్నికల ప్రచారాన్ని గిరిజన వస్త్రాదరణ చేసి ప్రచారం నిర్వహించడం ఆకట్టుకుంది. బిఆర్ఎస్ పార్టీ మూడవ మారు అధికారంలోకి రాగానే అసైన్‌మెంట్ భూముల నిబంధనలను సులభతరం చేస్తామన్నారు. తండాలకు స్వయం ప్రతిపత్తి కల్పించాలన్న లక్ష్యంలో తండాలను గ్రామ పంచాయితీలుగా మార్చిన ఘనత బిఆర్ఎస్‌కే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ నాయకులు రైతు బంధును ఆపాలని ఎన్నికల కమీషన్‌కు ఫిర్యాదు చేశారని ఒడిపడ్డారు. కాంగ్రెస్ కుట్రలు, కుతంత్రాలకు నిలయమని ఆరోపించారు. 13 ఏండ్లుగా మైనంపల్లి మెదక్ నియోజకవర్గాన్ని మరిచిపోయారని, ఇంత వరకు గిన్నెలు, గ్లాసులు ఇచ్చారని విమర్శించారు. నీరు లేనప్పుడు బోర్లు ఎందుకు వేయలేదని, ఇప్పుడెందుకు వేస్తున్నారని ప్రశ్నించారు. ఎమ్మెల్యే వెంట మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్‌రెడ్డి, నాయకులు తిరుపతిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు జగన్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్‌లు గురుమూర్తిగౌడ్, స్రవంతి శ్రీనివాస్, సబితా రవీందర్, పాన్నపేట మార్కెట్ కమిటి చైర్మన్ వెంకట్‌రెడ్డి, ఏడుపాయల కమిఇ చైర్మన్ బాలాగౌడ్, డైరెక్టర్లు శివశంకర్, మనోహర్, వెంకటేశం, సాయిలు, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.



తండాలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

# నర్సాపూర్‌లో బిఆర్ఎస్‌కు బిగ్‌షాక్

## కాంగ్రెస్‌లో చేరిన చిలుముల సుహాసిని రెడ్డి

## కాంగ్రెస్ వైపు బిఆర్ఎస్ నేతల చూపు

**సంగారెడ్డి బ్యూరో, అక్టోబర్26 ప్రభాతవార్త:** నర్సాపూర్ నియోజకరవ్గంలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)కు బిగ్‌షాక్ తగిలింది. గత కొంత కాలంగా టికెట్ కేటాయింపులో నెలకొన్న ఉత్కంఠకు బుధవారం తెర తొలగడంతో అసమ్మతి బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డికి టికెట్ లభిస్తుందన్న ధీమాతో ఉన్న బీఆర్ఎస్ కీలక నేతలు సునితా లక్ష్మారెడ్డికి బీఫాం ఇవ్వడంతో అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి ఎలాంటి వ్యతిరేకత లేని మదన్‌రెడ్డికి కాకుండా గ్రూపులను ప్రోత్సహిస్తూ కొంత మందికే అండగా నిలిచే సునితా లక్ష్మారెడ్డికి బీఆర్ఎస్ బీఫాం ఇవ్వడంపై ఆ నేతలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి వరకు కేసీఆర్ మదన్‌రెడ్డికి మద్ధతు ఇస్తూ టికెట్ కేటాయిస్తారని భావించినప్పటికీ ఎంపీ టికెట్ ఇస్తారని మభ్యపెట్టి ఎమ్మెల్యే టికెట్‌ను సునితా లక్ష్మారెడ్డికి ఇవ్వడాన్ని మదన్‌రెడ్డి వర్గం నేతలు జీర్ణించుకోలేక పోతున్నారు. బుధవారం ప్రగతి భవన్‌లో స్థానిక ఎమ్మెల్యే మదన్‌రెడ్డి సమక్షం లోనే సునితా లక్ష్మారెడ్డికి బీఫాం ఇవ్వడం, అప్పటి నుంచి మదన్‌రెడ్డి కొంత మంది నేతలకు అందుబాటులోకి రాకపోవడంతో వారు తమ భవిష్యత్తు కోసం నిర్ణయాలు తీసుకుంటున్నారు. మదన్‌రెడ్డి వర్గీయులతో పాటు నియోజకవర్గ పరిధిలోని కీలక నేతలు, సర్పంచులు, మండల పార్టీ అధ్యక్షులు సైతం పార్టీని వీడనున్నట్లు తెలుస్తుంది.

**కాంగ్రెస్‌లో చేరిన చిలుముల సుహాసిని రెడ్డి**

నర్సాపూర్ నియోజకవర్గంలో రాజకీయంగా ఎంతో పలుకుబడి ఉన్న చిలుముల కుటుంబం ఇప్పటి వరకు బీఆర్ఎస్‌తో కొనసాగింది. ఇటీవల జరిగిన పరిణామాల నేపథ్యంలో చిలుముల కుటుంబం బీఆర్ఎస్‌కు షాక్ ఇచ్చి కాంగ్రెస్‌కు తన హస్తాన్ని అందించారు. మదన్‌రెడ్డికి టికెట్ లభించదనే వార్తలు వస్తున్నప్పటి నుంచి మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు చిలుముల కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీలో చేరేలా పలుమార్లు విన్నవించారు. ప్రస్తుత ఎమ్మెల్యే మదన్‌రెడ్డి సైతం కాంగ్రెస్ పార్టీలో చేరుతారని వార్తలు వచ్చాయి. కానీ గురువారం ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మాణిక్‌రావు ఠాక్రే, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డిల సమక్షంలో దివంగత మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి కోడలు, బీఆర్ఎస్ ఉమ్మడి జిల్లా మాజీ మహిళా అధ్యక్షురాలు చిలుముల సుహాసిని రెడ్డి, ఆమె కుమారుడు, చిలప్‌చెడ్ మాజీ జెడ్పీటీసీ చిలుముల శేషసాయిరెడ్డి, కౌడిపల్లి మండల బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు చంద్రం క్రిష్ణాగౌడ్, బీఆర్ఎస్వీ నాయకులు సుధీర్‌రెడ్డిలు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. వీరితో పాటు నియోజకవర్గ పరిధిలోని బీఆర్ఎస్ ముఖ్య నేతలు, కార్యకర్తలు త్వరలోనే బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరనున్నట్లు సమాచారం.



కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మాణిక్‌రావు ఠాక్రే, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డిల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న చిలుముల కుటుంబ సభ్యులు

**కాంగ్రెస్ వైపు బీఆర్ఎస్ నేతల చూపు**

రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసే వారి పేర్లను ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించి నర్సాపూర్ నియోజకవర్గాన్ని పెండింగ్‌లో ఉంచిన విషయం తెలిసిందే. అప్పటినుంచి నర్సాపూర్ నియోజకవర్గ టికెట్ ప్రస్తుత ఎమ్మెల్యే మదన్‌రెడ్డితో పాటు రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డిలలో ఎవరికి కేటాయిస్తారనే ఉత్కంఠ నెలకొంది. ముందునుంచి ప్రస్తుత ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి టికెట్ కేటాయించికపోతే అధిష్టానంపై తిరుగుబాటు జెండా ఎగురవేస్తామని మదన్‌రెడ్డి వర్గీయులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు హెచ్చరిస్తూనే వస్తున్నారు. మదన్‌రెడ్డికి కాకుండా వేరే ఎవరికి టికెట్ కేటాయించిన సహకరించేది లేదంటూ బహిరంగంగానే ప్రకటించారు. అయినప్పటికీ బీఆర్ఎస్ అధిష్టానం సునితా లక్ష్మారెడ్డి వైపే మొగ్గు చూపింది. దీంతో తీవ్ర అసంతృప్తికి గురైన నేతలు ఇప్పటి వరకు సునితా లక్ష్మారెడ్డికి మద్ధతు ప్రకటించలేదు. మదన్‌రెడ్డి సైతం ఈ ఎన్నికల్లో సునితా లక్ష్మారెడ్డికి మద్ధతు ఇవ్వాలని మాట్లాడకుండా మౌనం వహిస్తున్నారు. దీంతో నియోజకవర్గంలోని ద్వితీయ శ్రేణి నేతలు కొంత మంది దూరంగా ఉండేందుకు ప్రయత్నిస్తుంటే శివ్వంపేట, చిలప్‌చెడ్, కౌడిపల్లి, నర్సాపూర్ మండలాల నేతలు, నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పార్టీని వీడేందుకు సిద్ధమవుతున్నారు. వీరితో పాటు కొల్చారం మండల పరిధిలోని కొంత మంది నేతలు పార్టీకి గుడ్‌బై చెప్పేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తుంది. మరికొంత మంది నేతలు పార్టీలోనే ఉన్నప్పటికీ సునితా లక్ష్మారెడ్డికి మద్ధతు ప్రకటిచేందుకు సిద్ధంగా లేరని చెప్తున్నారు. దీంతో సునితా లక్ష్మారెడ్డి అభ్యర్థిత్వాన్ని మెజారిటీ నాయకులు, కార్యకర్తలు వ్యతిరేకిస్తుండటంతో నర్సాపూర్ బీఆర్ఎస్ ఎలాంటి మార్పులు చోటుచేసుంటాయో వేచి చూడాల్సి ఉంది.

# ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

## సంగారెడ్డి జిల్లా కలెక్టర్ శరత్

**జోగిపేట, అక్టోబర్ 26, ప్రభాతవార్త:** ఎన్నికల ప్రవర్తనా నియమావళికి అనుగుణంగా అన్ని పార్టీలకు చెందిన అభ్యర్థులు ప్రచారం చేసుకోవాలని, నియమావళిని ఉల్లంఘిస్తే కఠినచర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ శరత్ హెచ్చరించారు. గురువారంనాడు జోగిపేటలోని తహశీల్దారు కార్యాలయంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఏర్పాట్లపై వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికే అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు అవసరమైన ఏర్పాట్లు చేయటం జరిగిందని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా దివ్యాంగులకు కూడా ర్యాంపులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇకపోతే ఇప్పటికే జిల్లాలో సమస్యాత్మక కేంద్రాలను గుర్తించామని, వీటిల్లో సాధారణ కేంద్రాల్లోకంటే మరింత పకడ్బందీ చర్యలు ఉంటాయని వెబ్ కాస్టింగ్, సిసి కెమెరా లు, పటిష్టమైన పోలీసు భద్రతలాంటి చర్యలు ఉంటాయని తెలిపారు. మిగతావాటకంటే ఈ సమస్యాత్మక కేంద్రాల్లో నిఘా ఎక్కువగా ఉంటుందని ఆయన తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకునేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. రాజకీయ పార్టీలు కూడా సహకరించాలని, ఎన్నికల ప్రవర్తనా నియమావళికి అనుగుణంగా తమ ప్రచార సరళి కొనసాగించాలన్నారు. మరీ ముఖ్యంగా సామాన్య పౌరులుకూడా ఎక్కడైనా నియమావళికి విరుద్ధంగా ఎలాంటి పనులు జరిగినా సి-విజిల్ యాప్‌లో ఫిర్యాదు చేయొచ్చని, వీడియోతీసి అందులో అప్‌లోడ్ చేస్తే వంద నిమిషాల్లో సంపూర్ణమైన చర్యలుంటాయని ఆయన హెచ్చరించారు. ఈ యాప్‌ద్వారా సామాన్య పౌరులుకూడా నిఘాశక్తిలా పనిచేయవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా ఆయనవెంబడి ఆర్డీవో పాండు, తహశీల్దారు అంటోని, డిప్యూటి తహశీల్దారు మధుకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




తహశీల్దారు కార్యాలయంలో అధికారులతో ఎన్నికల ఏర్పాట్ల గూర్చి తెలుసుకుంటున్న జిల్లా కలెక్టర్ శరత్



హుస్నాబాద్ పట్టణంలో ద్విచక్రవాహనం నుండి తరలిస్తున్న సొత్తు సీజ్ చేసిన దృశ్యం

## హుస్నాబాద్‌లో రూ.లక్షా 60వేలు సీజ్

**హుస్నాబాద్,అక్టోబరు26,ప్రభాతవార్త**

హుస్నాబాద్ పట్టణంలోని అక్కన్నపేట రహదారిలో గురువారం రహదారిపై తనిఖీ చేస్తూ ఒక స్కూటీ ద్విచక్రవాహనం నుండి 1లక్ష 62వేల రూపాయలను పట్టుకుని సీజ్ చేశారు.ఇదిలా ఉండగా స్కూటీపై సమీపంలోని కిషన్‌నర్ పెట్రోల్‌బంక్‌లో వధులు నిర్వహించే పెందోట వెంకటరమణ అనే వ్యక్తి హుస్నాబాద్ నుండి అక్కన్నపేట వైపుకు వెళుతుండగా పట్టుకుని నగదును స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్లు హుస్నాబాద్ సిఐ ఎర్రల కిరణ్ చెప్పారు.ఈ విషయంపై పోలీసులు వివరిస్తూ పెందోట వెంకటరమణ వద్ద ఎలాంటి సరైన పత్రాలు లేని కారణంగా సొత్తును సీజ్ చేసినట్లు విధులు నిర్వర్తిస్తున్న అక్కన్నపేట ఎస్ఐ తాండ్ర వివేక్,వాడ్‌కానిస్టేబుల్ మొగిళితో పాటు ఎన్నికల కమిషన్‌కు సంబంధించిన స్పెషల్ పోలీస్‌బలగాలు సైతం ఉన్నాయి. ఈ బలగాలు ఎన్నికలు నవంబర్ 30వరకు ఉన్నందున వాహనదారులు సరైన పత్రాలు తీసుకుని వెళితే ఏమీకాదని పత్రాలు చూపించని పక్షంలో కేవలం 50వేల రూపాయల వరకు మాత్రమే అనుమతి ఉంటుందని సిఐ కిరణ్ తెలిపారు. ఈ విషయంపై హుస్నాబాద్ సిఐ ఎర్రల కిరణ్ మాట్లాడుతూ ఎన్నికలు ముగిసేవరకు ఈ తనిఖీలు కొనసాగుతాయని ఆయన తెలిపారు.

**పోలీస్ అణిచివేతలతో ఒరిగేదేమీలేదు**

ప్రాసంఘాల నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకుని ఏమీ సాధించలేరని మా గొంతులు నొక్కి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయలేరని అక్కన్నపేట మండలం కపూర్‌నాయక్‌తండ గ్రామ సర్పంచ్ బానోతు సంతోష్‌నాయక్ అన్నారు.ఈమేరకు గురువారం నాడు ఆయనను అదుపులోకి తీసుకుని అక్కన్నపేట ఎస్ఐ తాండ్ర వివేక్ బైండోవర్‌పై తహసీల్దార్ ఎదుట హాజరుపరిచారు.

# సమీపిస్తున్న నామినేషన్ల పర్వం

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** నామినేషన్ల పర్వం దగ్గరపడుతుండంతో వివిధ పార్టీల నుంచి టిక్కెట్‌ను ఆశిస్తున్న ఆశావహులు టిక్కెట్ వస్తుందో లేదోనన్న టెన్షన్‌లో ఉన్నారు. నామినేషన్ల పర్వం ప్రారంభానికి ఇక వారం రోజుల గడువు మాత్రమే ఉంది. ఇప్పటికే టిఆర్ఎస్ అధినేత సిఎం కెసిఆర్ సిద్దిపేట, హుస్నాబాద్ స్థానాలను సిట్టింగ్‌లకే కేటాయించడంతో తాను గజ్వేల్‌లో మూడో సారి బరిలోకి దిగుతున్నారు. దుబ్బాక నియోజకవర్గం నుంచి మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డికి టికెట్ కేటాయించిన విషయం తెలిసిందే. గజ్వేల్ నియోజకవర్గం నుంచి బిజెపి అభ్యర్థిగా ఈటెల రాజేందర్, కాంగ్రెస్ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్లను పార్టీ అధిష్టానాలు ఖరారు చేశాయి. ఇది ఇలా ఉండగా మిగితా స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేయడానికి ఇటు బిజెపి అటు కాంగ్రెస్ పార్టీల అధిష్టానాలు జాబితాలకు తుది మెరుగులు దిద్దుతుండతంతో జాబితాలో తమ పేరు ఉంటుందో లేదోనని టిక్కెట్‌ను ఆశిస్తున్న ఆశావహుల గుండెల్లో అ త్రుత నెలకొంది. అయా పార్టీల నాయకులు టిక్కెట్ల వేటలో మునిగి తేలుతుండడంతో జిల్లాలో రాజకీయాలు ఇంకా వేడెక్కలేదు. సిద్దిపేట నియోజకవర్గం నుంచి ఇటు కాంగ్రెస్ అటు బిజెపి నుంచి పెద్ద సంఖ్యలో ఆశావహులు దరఖాస్తు చేసుకోవడం చర్చనీయశంగా మారిపోయింది. దీంతో పార్టీల అధిష్టానాలు ఎవరిని కరుణిస్తారో తెలియని పరిస్థితులు నెలకొనడంతో టిక్కెట్‌ను ఎవరూ దక్కించుకుంటారోనని ప్రజలు చర్చించుకుంటున్నారు. జిల్లాలో బిజెపి, కాంగ్రెస్ పార్టీల నుంచి టిక్కెట్ ఆశిస్తున్న ఆశావహులు టెన్షన్‌ను తట్టుకోలేకపోతున్నారు. అలాగే హుస్నాబాద్, దుబ్బాక నుంచి సైతం కాంగ్రెస్ పార్టీ నుంచి ఇద్దరు ముగ్గురు చొప్పున టిక్కెట్‌ను ఆశిస్తున్నారు. బిజెపి నుంచి దుబ్బాకలో సిట్టింగ్ ఎమ్మెల్యే రఘునందన్‌రావు బరిలోకి దిగుతుండగా గజ్వేల్ నుంచి పార్టీ అధిష్టానం ఈసారి సిఎం కెసిఆర్‌పై మాజీ మంత్రి ఈటెల రాజేందర్‌ను బరిలోకి దింపుతున్న విషయం తెలిసిందే. టిక్కెట్లు కేటాయించాని నియోజకవర్గాలలో బిజెపి, కాంగ్రెస్ పార్టీల ఆశావహులు టిక్కెట్ ఎవరిని వరిస్తుందో తెలకపోవడంతో నాయకులు తలలు బాదుకుంటున్నారు. సిద్దిపేట నుంచి కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ దక్కించుకోవడానికి దరిపల్లి చంద్రం, పూజల హరికృష్ణ, తాడూరి శ్రీనివాస్, గూడూరి శ్రీనివాస్, భవానిరెడ్డిలు సర్వ ప్రయత్నాలు చేస్తున్నారు. అలాగే బిజెపి నుంచి జిల్లా పార్టీ అధ్యక్షులు దూది శ్రీకాంత్‌రెడ్డి, సొప్పదండి విద్యాసాగర్, నరోత్తంరెడ్డి, చక్రధర్‌గౌడ్‌లు టిక్కెట్‌ను ఆశిస్తున్నారు. దుబ్బాక కాంగ్రెస్ నుంచి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి, పన్యాల శ్రావణ్‌కుమార్‌రెడ్డితో పాటు కత్తి కార్తీకలు టికెట్‌ను ఆశిస్తున్నారు. హుస్నాబాద్ కాంగ్రెస్ నుంచి మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్‌రెడ్డిలు టిక్కెట్ దక్కుతుందన్న గంపెడశాలో ఉన్నారు. ఇక బిజెపి నుంచి బొమ్మం శ్రీరాంచక్రవర్తితో, సురేందర్‌రెడ్డిలు టిక్కెట్‌ను ఆశిస్తున్నారు. అయా నియోజకవర్గాలలో బిజెపి, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులు ఎవరన్నది తేలితేనే జిల్లాలో రాజకీయాలు వెడెక్కనున్నాయి.

**ఖరారు కాని అభ్యర్థులు..**
**ఆందోళనలో ఆశావాహులు**
**జాబితాలో తమ పేరు ఉంటుందో లేదోనని**
**ఆశావాహుల గుండెల్లో అత్రుత**

# ఘనపురం ఆనకట్ట ఎత్తు ఎంత పెంచారో తెలపాలి

**కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు**
**మెదక్ కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి రోహిత్‌రావు**

**పాపన్నపేట, అక్టోబరు 26, ప్రభాతవార్త:** ఘనపురం ఆనకట్ట ఎత్తు ఒక ఈంచు మందమైనా ఎత్తు పెంచారా అని మెదక్ శాసన సభ కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి రోహిత్ రావు నిలదీశారు. ఘనపురం ఆనకట్ట ఎత్తును ఎంత పెంచారో రానున్న 48 గంటలో ప్రకటించి బిఆర్ఎస్ తన నిజాయితీ, నీతిని చాటుకోవాలని రోహిత్‌రావు సవాల్ విసిరారు. గురువారం మండల కేంద్రమైన పాపన్నపేటలో నిర్వహించిన సమావేశంలో 6వేల మంది వరకు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు రోహిత్‌రావు ప్రకటించారు. ఒకరిద్దరికి దళిత బంధు, డబుల్ బెడ్ రూంలు ఇచ్చి చేతులు దులుపుకున్న బిఆర్ఎస్ పేదల సంక్షేమ గురించి మాట్లాడటం, ఓట్లు ఆడగడం విడ్డూరంగా ఉందని దుయ్యబట్టారు.

**కాంగ్రెస్‌లో చేరిన ప్రజాప్రతినిధులు, నాయకులు...**

ఎంపిపి అధ్యక్షులు చందనరెడ్డ, ఎంపిటిసి సభ్యులు మైనిక, నాగమణి, కొత్తపల్లి సహకార సంఘం చైర్మన్ త్యార్ల రమేష్ గుప్తా, మల్లంపేట సర్పంచ్ బాపురెడ్డి, కొత్తపల్లి సొసైటీ డైరెక్టర్ కిష్టయ్య, ఆత్మ కమిటి డైరెక్టర్ పద్మారావు, ముద్దాపూర్ ఉప సర్పంచ్ భూమయ్య, మండల గౌడ సంఘం మాజీ అధ్యక్షులు నరేందర్ గౌడ్, గ్రామ అధ్యక్షులు సత్తాగౌడ్, మాజీ ఎంపిటిసి సభ్యులు బొల్లి మల్లయ్య తదితరులు (1500 మంది) కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. కార్యక్రమంలో జల్లా కాంగ్రెస్ రైతు సంఘం అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గోవింద్ నాయక్, శ్రీకాంతప్ప, శ్రీకాంత్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, చికోడ్ సహకార సంఘం మాజీ చైర్మన్‌లు కొండల్‌రెడ్డి, మేగ్యా నాయక్, పాపన్నపేట ఎంపిటిసి సభ్యులు ఆకుల శ్రీనివాస్, మాజీ ఎంటిసి సభ్యులు మల్లయ్య, సత్యాగౌడ్, ప్రసాద్, ప్రవీణ్, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మైనంపల్లి రోహిత్‌రావు

## బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

**సదాశివపేట, అక్టోబరు 26, ప్రభాతవార్త:** మండలంలోని మాచిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ముస్లిం మైనార్టీ నాయకులు ఖలీల్, జలీల్, అబెదుల ఆధ్వర్యంలో 50 మంది కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గురువారం మాజీ ఎమ్మెల్యే, సంగారెడ్డి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చింత ప్రభాకర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిపోయారు. పార్టీలో చేరిన నాయకులను చింత ప్రభాకర్ పార్టీ ఖండువా కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చింత ప్రభాకర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృదినద పనులు, శాసన సభ ఎన్నికలను పురష్కరించుకుని ప్రకటించిన మెనిఫెస్టోకు ఆకర్షితులపై ఆయా పార్టీల నాయకులు బిఆర్ఎస్‌లో చేరేందుకు ఉరకలు వేస్తున్నారని గుర్తు చేశారు. కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు శ్రీరాములు గౌడ్, గ్రామ ఉప సర్పంచ్ శ్రీశైలం యాదయ్య, సొసైటీ చైర్మన్ రత్నాకర్ రెడ్డి, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బేగరి సుధాకర్, మాజీ సర్పంచ్ సంగన్న, సలావుద్దీన్, నాయకులు షబ్బీర్, సాదత్తు, జలీల్ తదితరులు పాల్గొన్నారు.



మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్ నాయకులు



వాహనాలను తనిఖీ చేస్తున్న దృశ్యం

## పటేల్ గూడలో ఫ్లయింగ్ స్క్వాడ్ టీం వాహనాల తనిఖీ

**అమీన్‌పూర్, అక్టోబర్26 ప్రభాతవార్త:** ఎన్నికల కోడ్ అమలు నేపథ్యంలో ఫ్లయింగ్ స్క్వాడ్ టీం-3 మల్లేశ్వర్ ఆధ్వర్యంలో గురువారం పటాన్‌చెరు నియోజకవర్గం అమీన్‌పూర్ మండలం పటేల్ గూడ గ్రామం దగ్గర ఎన్నికల నేపథ్యంలో ఓటర్లను ప్రభావితం చేసే మద్యం, డబ్బులను అరికట్టేందుకు వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీల్లో బలరాం, పోలీసులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌లో విద్యార్థులకు ఓపెన్ హౌజ్



విద్యార్థులకు పోలీసుల విధుల గురించి వివరిస్తున్న ఎస్ఐ

**వెల్దుర్తి, అక్టోబర్26 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన వెల్దుర్తిలోని పోలీస్ స్టేషన్‌లో స్థానిక ఎస్ఐ మధుసూదన్‌గౌడ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఓపెన్ హౌజ్ కార్యక్రమం నిర్వహించారు. గురువారం నిర్వహించిన ఓపెన్ హౌజ్ కార్యక్రమంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మధుసూదన్‌గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులకు పోలీస్ స్టేషన్ పనితీరు, చట్టాల వినియోగం తదితర అంశాల గురించి విద్యార్థులకు వివరించారు. అలాగే పోలీస్ స్టేషన్‌లో లాకప్ గదులను, రైటర్ గదిని, ఎస్ఐ కార్యాలయాన్ని చూపించారు. అలాగే పోలీస్ సిబ్బంది పనితీరును వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**వెల్దుర్తి, అక్టోబర్26 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఉప్పులింగాపూర్, బండపోచాన్‌పల్లి, శెట్టిపల్లి కలాన్ గ్రామాల్లో వెల్దుర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ, పీఏసీఎస్ సీఈవో సిద్ధయ్యలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం తరపున పీఏసీఎస్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులు మద్ధతు ధర పొంది ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో విఙ్ఞేశ్వర్, జిల్లా సహకార శాఖ మానిటరింగ్ అధికారి యాకుబ్ అలీ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరి ప్రాణాలను కాపాడిన యువకుడు

**వెల్దుర్తి, అక్టోబర్26 ప్రభాతవార్త:** తల్లిని ఖర్చుల నిమిత్తం వంద రూపాయలు అడగగా, తన వద్ద డబ్బులు లేవని తల్లి అనడంతో ఆగ్రహానికి గురైన విద్యార్థి సాయి ఆత్మహత్య చేసుకుంటానని గురువారం ఉదయం మాసాయిపేట శివారుల్లో బంగారమ్మ ఆలయ పరిసరాల్లో రైలుకు ఎదరుగా పరిగెత్తాడు. దీనిని గమనించిన తల్లి యాదమ్మ కొడుకు సాయిని కాపాడటానికి వెంట పరిగెత్తింది. అప్పుడే రైలు రావడం గమనించిన మాసాయిపేట గ్రామానికి చెందిన తలారి రాజు వెంటనే క్షణాల్లో స్పందించి విద్యార్థి సాయి, తల్లి యాదమ్మలను ప్రక్కకు నెట్టేసి వారి ప్రాణాలు కాపాడాడు. దీంతో తలారి రాజును గ్రామ సర్పంచి మధుసూదన్‌రెడ్డితో పాటు గ్రామస్థులు అభినందించారు.

## ఎన్నికల వేళ బైండోవర్ కలకలం

**పాపన్నపేట, అక్టోబర్ 26, ప్రభాతవార్త:** ఎన్నికల వేళ సర్పంచులను బైండోవర్ చేస్తుండటంతో నాయకుల్లో కలకలం మొదలైంది. పాపన్నపేట మండలంలో పలువురు సర్పంచులను బైండోవర్ చేయడానికి ఆధార్ కార్డు తేవాలని ఎస్ఐ మహిపాల్‌రెడ్డి కోరడంతో సర్పంచులు మండి పడ్డారు. తమకు ఎలాంటి నేర చరిత్ర లేకున్నా కేసులు నమోదు కాకున్నా బైండోవర్ ఎలా చేస్తారని మల్లంపేట సర్పంచి బాపురెడ్డి ప్రశ్నించారు. మండలంలో మొత్తం 14 మంది బైండోవర్ చేయాల్సిందిగా ఆదేశాలు తమకు వచ్చాయని, ఎస్ఐ మహిపాల్‌రెడ్డి తెలిపారు. ఎన్నికల్లో గొడవలు జరగడానికి అవకాశం ఉన్న గ్రామాల సర్పంచులను తహశీల్ధార్ ముందు బైండోవర్ చేయనున్నట్లు ఆయన తెలిపారు. కాగా మండలానికి చెందిన మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డితో పాటు అధికార ప్రతిపక్ష సర్పంచులు మాజీ సర్పంచులు ఉన్నట్లు తెలిపారు.

## అన్ని పోలీస్ స్టేషన్లలో ఓపెన్ హౌజ్

**-జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని**

**మెదక్ అర్బన్, అక్టోబర్26 ప్రభాతవార్త:** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా విధి నిర్వహణలో అసువులు బాసిన అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని ఆదేశానుసారం గురువారం జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ ఆధ్వర్యంలో జిల్లా ఏఆర్ హెడ్ క్వార్టర్స్‌లో, జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో ఓపెన్ హౌజ్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని మాట్లాడుతూ పోలీస్ శాఖ పనితీరు, వివిధ అంశాలపై విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించాలని జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులకు జిల్లా ఏఆర్ హెడ్ క్వార్టర్స్ లో, జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో ఓపెన్ హౌజ్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ ఓపెన్ హౌజ్ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలకు చెందిన సుమారు 1000 మంది విద్యార్థులు హాజరయ్యారన్నారు. ఆర్మోరర్లు, బాంబ్ స్క్వాడ్ టీం, ట్రాఫిక్ సిబ్బంది, ఐటీ కోర్, షీ టీమ్, భరోసా సిబ్బంది తదితరులు విద్యార్థులకు పోలీస్ శాఖ పనితీరును వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ మహేందర్, మెదక్ డీఎస్పీ ఫణిందర్, ఆర్ఐలు నాగేశ్వర్‌రావు, అయ్యుతరావు, మెదక్ పట్టణ సీఐ వెంకట్, ఎస్ఐ పోచయ్య, ఆర్ఎస్ఐ నరేష్, ఆర్మోరర్లు సత్యనారాయణ, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ సుధాకర్, జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్‌ల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు ఆయుధాల గురించి వివరిస్తున్న దృశ్యం

# బిజెపితోనే తెలంగాణ అభివృద్ధి : ఎమ్మెల్యే రఘునందన్‌రావు

**రాయపోల్, అక్టోబర్26 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే బిజెపి పార్టీతోనే సాధ్యమని ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్‌రావు అన్నారు. గురువారం రాయపోల్ మండల పరిధిలోని రామారం, గొల్లపల్లి, ఉదయ్ పూర్, సయ్యద్‌నగర్ గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ పువ్వు గుర్తుకు ఓటేసి తనని మరో సారి ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో అవినీతి పాలన పోయి బిజెపి ప్రభుత్వమే ఏర్పాటే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.దేశ ప్రధాని నరేంద్ర మోడీతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక మద్యం ఏరులై పారుతుందని అన్నారు. గత ఉప ఎన్నికల్లో నన్ను గెలిపిస్తే రెండున్నర సంవత్సరాలలో దుబ్బాక నియోజకవర్గానికి రావాల్సిన నిధుల ను అసెంబ్లీలో ప్రభుత్వంతో కోట్లాడి అభివృద్ధి చేస్తున్నానని అన్నారు.దుబ్బాక నియోజకవర్గంలో తాను గెలవక ముందు రోడ్లు ఎలా ఎన్నాయో, ఇప్పుడు ఎలా ఉన్నాయో ప్రజలు గమనించాలని అన్నారు. పువ్వు గుర్తుకు ఓటేసి తనని మరోసారి ప్రజలు ఆశీర్వదించాలని ఆయన కోరారు. వైస్ ఎంపీపీ రాజిరెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ పాల రవీందర్‌గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ తలారి నర్సింలు,బిజెపి మండల అధ్యక్షులు మాదాసు వెంకట్‌గౌడ్,మండల ఎన్నికల ప్రచార కార్యదర్శి రవీందర్‌రెడ్డి, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు మంకిడి స్వామి, సీనియర్ నాయకులు రాజా గౌడ్,మన్నె ఆంజనేయులు, సత్యపాల్ రెడ్డి, ఉదయ్ పూర్ ఉప సర్పంచ్ తూర్పు లక్ష్మణ్,నీల స్వామి,క్రిష్ణాగౌడ్, నర్సింలు,వెంకట్‌గౌడ్, సమరేందర్‌రెడ్డి, స్వామి, రాజు,శ్రీనివాస్ పాల్గొన్నారు



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు



సునితా లక్ష్మారెడ్డిని సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## సునితా లక్ష్మారెడ్డిని కలిసిన బీఆర్ఎస్ నాయకులు

**కొల్చారం, అక్టోబర్26 ప్రభాతవార్త:**

రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్, నర్సాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి సునితా లక్ష్మారెడ్డిని మండల బీఆర్ఎస్ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు గురువారం హైదరాబాద్‌లోని వారి స్వగృహంలో వెళ్లి కలిశారు. ఈ సందర్భంగా సునితా లక్ష్మారెడ్డిని శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సునితా లక్ష్మారెడ్డి గెలుపుకు సైనికుల్లా పని చేస్తామన్నారు. నర్సాపూర్ నియోజకవర్గంలో మళ్లీ బీఆర్ఎస్ జెండాను ఎగురవేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి వీరారెడ్డి, మాజీ జెడ్పీటీసీ పాం శ్రీనివాస్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ చిన్నారం ప్రభాకర్, బీఆర్ఎస్ నాయకులు గోవర్ధన్‌రెడ్డి, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ అరిగె రమేష్, శ్రీశైలం, తుక్కాపూర్ ఆంజనేయులు చిట్యాల యాదయ్య, ముత్యంగారి సంతోష్‌కుమార్, రమేష్, సందీప్, సూరెగారి నరేందర్‌రెడ్డి, మాజీ సర్పంచి గల్వ ఇంద్రసేనారెడ్డి, ప్రభాకర్, శ్రీనివాస్‌గౌడ్, సత్యంగౌడ్, వడ్ల శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ సంగమేశ్వర్, సాయిబాబాగౌడ్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, మండల బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

**కిష్టాపూర్ బీఆర్ఎస్ నాయకులు సైతం....**

రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్, నర్సాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి సునితా లక్ష్మారెడ్డిని హైదరాబాద్‌లోని వారి నివాసంలో గురువారం కిష్టాపూర్ బీఆర్ఎస్ యువజన విభాగం నాయకులు ఆరెక్కల ప్రవీణ్ కుమార్, వరిగుంతం నాగరాజులు కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సునితా లక్ష్మారెడ్డి గెలుపునకు తమ వంతు సహకారం అందిస్తామన్నారు.

## కాంగ్రెస్ తీరుపై బిఆర్ఎస్ నిరసన

**కొండాపూర్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** రైతుల సంక్షేమానికి, వ్యవసాయ పెట్టుబడుల కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు బంధు పథకాన్ని నిలిపివేయాలంటూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కమీషన్‌కు గురువారం వినతి పత్రం అందించడం పట్ల బిఆర్ఎస్ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రమైన కొండాపూర్‌లో నిరసన వ్యక్తం చేశారరు. కొండాపూర్ గ్రామంలోని బస్టాండ్ దగ్గర బిఆర్ఎస్ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు విఠల్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.

## కొల్చారం జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నాగుపాము కలకలం

**కొల్చారం, అక్టోబర్26 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కొల్చారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నాగుపాము కనబడటంతో కలకలం రేగింది. దసరా సెలవుల అనంతరం పాఠశాలను తెరవగా నాగుపాము కనిపించింది. దీంతో ఉపాధ్యాయులు పాములు పట్టే వ్యక్తిని పిలిపిపించి నాగుపామును పట్టించి అటవీ ప్రాంతంలో విడిచిపెట్టారు.

## పథకాల పితామహుడు సిఎం కేసిఆర్

**-ఆశీర్వాద సభలో కొనింటి మాణిక్‌రావు**



మాణిక్‌రావుకు మంగళహారతులతో స్వాగతం పలుకుతున్న మహిళలు

**జహీరాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** భారత దేశంలోని ఏ రాష్ట్రంలో అమలు కాని సంక్షేమ పథకాలను తెలంగాణలో అమలు చేస్తూ సిఎం కేసిఆర్ పథకాల పితామహుడుగా కీర్తి పొందుతున్నారని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జి దేవి ప్రసాద్, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్‌లు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మండలంలోని అల్గోల్, కొత్తూర్(బి), డిడిగి గ్రామాలలో ఆశీర్వా సభలు (ప్రచారాన్ని) నిర్వహించారు. బిఆర్ఎస్ రూపొందించిన ఎన్నికల మెనిఫెస్టోను చూసి కాంగ్రెస్ నాయకులకు వణుకుపట్టిందని విమర్శించారు. 10 సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ అమలు చేసిన సంక్షేమ పథకాలను (ఉచిత కరెంటు, రైతు బంధు, రైతు భీమీ, పెన్షన్, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ తదితర) వివరించారు. మూడవ మారు అధికారంలోకి రాగానే అమలు చేసే పథకాలపై వివరించారు. ప్రభుత్వం రైతుల కోసం అమలు చేస్తున్న రైతు బంధును ఆపాలని కాంగ్రెస్ నాయకులు ఎన్నికల కమీషన్ దృష్టికి తేవడం రైతులను ఆర్థికంగా ఇబ్బందులు పెట్టడం కాదా అని ప్రశ్నించారు. నారిజం ప్రాజెక్టును మిని ట్యాంక్‌గా అభివృద్ధి పర్చి టూరిస్ట్ ప్లేస్‌గా మారుస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఐడిసి చైర్మన్ మహ్మద్ తన్వీర్, నియోజకవర్గ ఇంచార్జి దేవి ప్రసాద్, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, ఆత్మ కమిటి చైర్మన్ పెంటారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండప్ప, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు తట్టు నారాయణ, మాజీ జడ్పీటిసి సభ్యులు మాణిక్యమ్మ, యేసు రత్నం, నాయకులు తాజుద్దీన్, సరస్వతిరెడ్డి, మంజుల, సర్పంచ్ కరణ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు జహీరాబాద్‌కు ఎంపి అసదుద్దీన్ ఓవైసీ రాక

**జహీరాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** ఈ నెల 27వ తారీఖున ఎంపి, ఎంఐఎం పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసి జహీరాబాద్‌కు వస్తున్నట్లు పట్టణ ఎంఐఎం అధ్యక్షులు అత్తర్ హైమద్ తెలిపారు. సాయంత్రం 6 గంటలకు పట్టణంలోని ఈద్గా మైదానంలో నిర్వహించే బహిరంగ సభలో అసదుద్దీన్ ఓవైసి పాల్గొని ప్రసంగిస్తారన్నారు.

## కాంగ్రెస్ తీరుపై బిఆర్ఎస్ నిరసన

**కంది, అక్టోబరు 26, ప్రభాతవార్త:** రైతు బంధును ఆపాలని కాంగ్రెస్ కాంగ్రెస్ నాయకులు ఎన్నికల కమీషన్‌కు ఫిర్యాదు చేయడం మాస్యాస్పదంగా ఉందని బిఆర్ఎస్ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. రైతు బంధుపై టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి చేసిన ప్రకటనను ఖండిస్తున్నట్లు బిఆర్ఎస్ నాయకులు విమర్శించారు. మండల కేంద్రమైన కందిలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు నరహరిరెడ్డి, సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, జడ్పీటిసి సభ్యులు కొండల్‌రెడ్డి, ఆత్మ కమిటి చైర్మన్ కృష్ణగౌడ్, సొసైటీ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, సంగారెడ్డి మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ కాజా ఖాన్, నాయకులు మోహన్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీ కరపత్రాలను అందచేస్తున్న కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి ఎట్టి శ్రీనివాస్

## ప్రజల సంక్షేమం కొరకే కాంగ్రెస్ ఆరు గ్యారంటీ హామీలు

**-మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎట్టి శ్రీనివాస్**

**పుల్కల్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేసే 6 గ్యారంటీ హామీల కరపత్రాలను గురూరం కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి ఎట్టి శ్రీనివాసన ఆవిష్కరించి ప్రజలకు అందచేశారు. ఈ సందర్భంగా ఎట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజల మేలు కొరకే కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీ హామీలను ప్రకటించిందన్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లోని ప్రతి ఇంటికి గ్యారంటీ హామీల కరపత్రాలు అందచేయనున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేసే పథకాలను హామిగా చెబుతుందన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి దామోదర్ రాజనర్సింహాను శాసన సభ తలుపులు తట్టేలా ఓట్లతో ఆశీర్వదించాలని ప్రజలకు వినతి చేశారు. కార్యక్రమంలో మండల యువజన సంఘాల అధ్యక్షులు బోయిని దామోదర్, పుల్కల్ గ్రామ యుత్ కాంగ్రెస్ అధ్యక్షులు బెసనత ప్రశాంత్, కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చాకలి భాస్కర్, ఫక్రుద్దీన్, మేతరి శ్రీనివాస్, ఎండి రజాక్ అలీ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్ నాయకులు



బిఆర్ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్ నాయకులు

**చౌటకూరు, అక్టోబరు 26, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన చౌటకూరు, చక్రియాల్ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ వార్డు సభ్యులు, పార్టీ శ్రేణులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. మండల కేంద్రమైన చౌటకూరులో బిఆర్ఎస్ ఎన్నికల కార్యాలయాన్ని శాసన సభ ఇంచార్జి ఫారుఖ్ హుస్సేన్, నాయకులు జైపాల్‌రెడ్డిలు ప్రారంభించారు. బిఆర్ఎస్‌లో చేరిన చౌటకూరు పంచాయితీ వార్డు సభ్యులు పార్కల శ్రీనివాస్‌రెడ్డి, పెప్సీ క్రిష్ణలు, చక్రియాల్ గ్రామానికి చెందిన కాశపాగ ఏసు, ఉప్పరి మహిపాల్ జోగు వినయ్, చింతకుంట ప్రభుదాస్, గంగోన్నోల్ల విజయ్‌కుమార్, వడ్డె రాజులు తమ అనుచరులతో బిఆర్ఎస్‌లో చేరగా నాయకులు పార్టీ ఖండువాలు కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎంపిపి ఉపాధ్యక్షులు గాజుల వీరేందర్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు చౌకంపల్లి శివకుమార్, సర్పంచుల ఫోరం ఉమ్మడి పుల్కల్ మండల అధ్యక్షులు బక్కారెడ్డి కిష్టారెడ్డి, నాయకులు దర్శన్‌రెడ్డి, ఎల్ వీరారెడ్డి, అనంతి, బాలయ్య, తలారి దేవయ్య, కొల్కూరి మొగులయ్య, రాజమల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో ఫ్లెక్సీల రగడ

**జిల్లా నాయకుడిని చిన్నచూపు చూశారని చిర్రుబుర్రు**

**ఫ్లెక్సీని చించేసిన మరో నాయకుడు**

**పాపన్నపేట, అక్టోబరు 26, ప్రభాతవార్త:** అధికార బిఆర్ఎస్ పార్టీలో ఫ్లెక్సీల రగడ చర్చనీయాంశంగా మారింది. ఎన్నికలను పురస్కరించుకుని మండల కేంద్రమైన పాపన్నపేటలో ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయంను ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించాలని నిర్ణయించి పార్టీ అధ్యక్షుడి కార్యాలయంలో ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. ఫెక్సీలో జిల్లా నాయకుడి ఫోటోను చిట్ట చివరకు అచ్చువేసి ముందుగా మండల నాయకుడి ఫోటోను తన కంటూ ముందు అచ్చువేసి ఉండటంతో గమనించి సదరు నాయకుడు ఇదేలా ప్రోటోకాల్ అంటూ చిర్రుబుర్రుమన్నారు. కాంగ్రెస్ పార్టీ వారు ఇచ్చే ప్రధాన్యత ఇవ్వడం లేదని ఇవ్వడం లేదని అనడంతో రగడ షురూవయింది. మండల నాయకుడు ఫెక్సీని చించేయడంతో జిల్లా నాయకులు చిర్రు బుర్రు లాడుతూ అక్కడి నుంచి ఫలాయనం చేయడంతో మండల నాయకులు జిల్లా నాయకుడిని బెజ్జగించేందుకు జిల్లా నాయకుడి ఇంటికి వెళ్లి బ్రతిమిలాడినట్లు తెలుస్తోంది. ఎవరెన్ని చెప్పినా శాంతించకుండా పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవానికి, ప్రచారానికి దూరంగా ఉన్నట్లు సమాచారం.

## బిఆర్ఎస్ అవినీతి పాలనకు చరమగీతం పాడండి

**-కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చంద్రశేఖర్**

**జహీరాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** కమీషన్లు, కలెక్షన్లే ధ్యేయంగా అవినీతిమయమైన బిఆర్ఎస్ ప్రభుత్వానికి రానున్న శాసన సభ ఎన్నికల్లో ప్రజలు చరమగీతం పాడాలని మాజీ మంత్రి, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆగం చంద్రశేఖర్ అన్నారు. గురువారం వస్తున్నా... మీ కోసం కార్యాక్రమంలో భాగంగా నియోజకవర్గలోని కోహీర్ మండల పరిధిలోని మాద్రి, గురుజువాడ, రాజనెల్లి, మాచిరెడ్డిపల్లి, పిచారాగడి, న్యూ పిచారాగడి తండా, ఓల్డ్ పిచారాగడి తండాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయా గ్రామాల్లో చంద్రశేఖర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలనకు వీడ్కోలు పలకాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. 10 సంవత్సరాల పాలనలో ఎన్నికల సందర్బంగా చేసిన హామీలను అమలు చేయడంలో సిఎం కేసిఆర్ పూర్తిగా విఫలమయ్యారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారానికి గ్రామాలకు వస్తున్న బిఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావును నిలదీయడం ఇందుకు ఉదహరించవచ్చన్నారు.తనకు ఓ మారు ఆశీర్వదిస్తే సిద్ధిపేట, గజ్వేల్‌లను తలదన్నే రీతిలో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామలింగారెడ్డి, ఎంపిపి అధ్యక్షులు మాధవి జడ్పీటిసి సభ్యులు రామ్‌దాస్, నాయకులు ఎంజి రాములు యాదవ్, పి నరసింహారెడ్డి, షాకీర్ అలీ పాల్గొన్నారు.




రాజనెల్లి సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చంద్రశేఖర్



రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న దృశ్యం

## రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

**జోగిపేట, అక్టోబర్ 26, ప్రభాతవార్త:** రైతుబంధును నిలిపివేయాలంటూ ఎన్నికల కమీషన్‌కు ఫిర్యాదు చేశారంటూ బిఆర్ఎస్ పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను గురువారంనాడు జోగిపేట పబ్బతి హనుమాన్ చౌరస్తాలో దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో అందోలు బిఆర్ఎస్ ఇంఛార్జ్ పారూక్‌హుసేన్, అందోలు ఎమ్మెల్యే చంటి క్రాంతికిరన్, ట్రేడ్‌ప్రమోషన్ కార్పోరేషన్ ఛైర్మెన్ మఠం బిక్షపతి తదితరుల పాల్గొన్నారు.

## బోరంచ గ్రామ శివారులో చిరుత సంచారం

**చుట్టు పక్కగ్రామాల ప్రజలు తస్మా జాగ్రత్త**

**మనూర్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం మనూర్ మండల పరిధిలోని బోరంచ, దుదగొండ గ్రామాల శివారులో చిరుతపులి సంచరించినట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. బుధవారం రాత్రి 9 గంటల ప్రాంతంలో పత్తి పంట పొలం నుంచి రోడ్డు పై నుంచి చిరుతపులి బోరంచ శివారు గట్టు వైపు వెళ్లినట్లు ఓ రైతు భయాందోళనలు చెందారు. విషయాన్ని గ్రామ సర్పంచ్ రేణుక పండరికి వివరించడంతో సర్పంచ్ అటవీ శాఖ, సంబంధిత అధికారులకు సమాచారం అందించినట్లు పేర్కొన్నారు. గ్రామస్థులు తగు జాగ్రత్తలు తీసుకుంటూ ఉండాలని సర్పంచ్ గ్రామస్థులకు వివరించారు.

## శిశుగృహ కేంద్రాన్ని తనిఖీ చేసిన న్యాయమూర్తి




శిశు గృహ కేంద్రాన్ని పరిశీలిస్తున్న న్యాయమూర్తి హన్మంతరావు

**సంగారెడ్డి టౌన్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఉత్తర్వుల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ఇంచార్జి ప్రధాన న్యాయమూర్తి సూచనల మేరకు జిల్లా కార్యదర్శి జె హన్మంతరావు జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని శిశు గృహను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. శిశు గృహ పరిసరాలను కలియ తిరిగి పరిస్థితులను పరిశీలించారు. గృహంలోని చిన్నా రుల స్థితిగతులు, వాతావరణం తదితర విషయాలను పరిశీలించారు. చిన్నారులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. పరిశుభ్రంగా ఉండాలని, సమయానికి ఆహారం తీసుకోవాలని, క్రమ శిక్షణతో రోజులు గడపాలని చిన్నారులకు సూచించారు. చిన్నారుల ఆరోగ్యంపై గృహం బాధ్యులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. కార్యక్రమంలో శిశు గృహ సిబ్బంది శారత, చిన్నారులు, ఆయలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల భద్రతే లక్ష్యంగా ఫ్లాగ్ మార్చ్

**-మెదక్ డిఎస్పి ఫణీంద్ర**



పాపన్నపేటలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న పోలీసులు

**పాపన్నపేట, అక్టోబరు 26, ప్రభాతవార్త:** ప్రజల భద్రతే లక్ష్యంగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు మెదక్ అడిషనల్ ఎస్పీ మహేందర్ తెలిపారు. గురువారం మండల కేంద్రమైన పాపన్నపేటతో పాటు మండలంలోని కొత్తపల్లి, యూసుఫ్‌పేట, మల్లంపేట, కొడుపాక, పాత లింగాయపల్లి గ్రామాల్లో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ వచ్చే నెల 30న జరుగనున్న శాసన సభ ఎన్నికల్లో ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్న లక్ష్యంతో గ్రామాల్లో సీఆర్పీఎఫ్, సవిల్ పోలీసు బలగాలతో ఫ్లాగ్ మార్చ్‌లు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాకు రెండు కంపెనీల పోలీసు బలగాలు వచ్చాయని, ఒక కంపెనీ నర్సాపూర్, మరో కంపెనీ మెదక్ నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసినట్లు వివరించారు. ప్రజలు 50వేల రూపాయలకు పైగా నగదు తీసుకుపోతుంటే తగు రశీదులు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిఎస్పీ ఫణీంద్ర, మెదక్ రూరల్ సిఐ రాజశేఖర్‌రెడ్డి, పాపన్నపేట, కొల్చారం పోలీసు ఠాణాల ఎస్ఐలు మహిపాల్‌రెడ్డి, మహ్మద్ గౌస్, ఎఎస్ఐలు, హెడ్ కానిస్టేబుల్‌లు, పోలీసు బలగాలు పాల్గొన్నాయి.

## ఈటలకు గజమాలతో ఘన స్వాగతం

**ములుగు, అక్టోబర్ 26 (ప్రభాతవార్త):**

ఎన్నికల శంఖారావానికి గజ్వేల్ వస్తున్న బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్‌కు ములుగు బిజెపి నాయకులు గురువారం గజమాలతో ఘన స్వాగతం పలికారు. గజ్వేల్ బిజెపి అభ్యర్థిగా మొదటిసారి గజ్వేల్‌కు వస్తున్న సందర్భంగా సిద్దిపేట జిల్లా సరిహద్దు ములుగు మండలం వంటిమామిడి వద్ద మండల పార్టీ అధ్యక్షుడు పల్లె రమేష్‌యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ అసమ్మతి నాయకులు ఇటీవల పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసిన కొత్తూరు గ్రామ మాజీ సర్పంచ్ శెట్టి సురేష్‌గౌడ్, మండల పిఎసిఎస్ మాజీ చైర్మన్ ఆరె పెంటయ్య, క్షీరసాగర్ మాజీ ఎంపిటిసి భాస్కర్‌రెడ్డి, లక్ష్మణ్ తదితరులు బిజెపి పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

## పాఠశాలకు వాటర్‌ఫిల్టర్ అందజేసిన పూర్వ విద్యార్థులు

**మర్కుక్, అక్టోబర్ 26 (ప్రభాతవార్త):**

మండల పరిధిలోని దామరకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998-99 విద్యాసంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు అదే పాఠశాలకు వాటర్ ఫిల్టర్ మిషన్‌ను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేద విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలన్న ఆలోచనతో తలా కొంత డబ్బులు జమచేసి వాటర్ ఫిల్టర్‌ను అందజేశామని తెలిపారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేష్ మాట్లాడుతూ ఈ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు వాటర్ ఫిల్టర్ అందజేసిన సందర్భంగా వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సవిత, రాధ, లత, స్వప్న, జిన్నా రమేష్, ఐలేని, కాసీం, బాలరాజు, పత్తి నర్సింలు, సకినాల పాండు, సింగం ప్రకాష్, నాలపల్లి పరమేశ్, చంద్రంగౌడ్, గణేష్, బాలరాజు, శ్రీనివాస్, పత్తి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.